క్లుప్తంగా

రహదారుల అభివృద్ధికి కృషి



గుడివాడరూరల్: రహదారుల అభివృద్ధితో గుడివాడకు కొత్త హంగులు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గుడివాడలోని అన్ని రహదారుల ఇరువైపులా రోడ్డు నిర్మించి, డివైడర్లు, నూతన టెక్నాలజీతో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం



తోట్లవల్లూరు: రోటరీ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రోటరీక్లబ్ ఆఫ్ ఉయ్యూరు అధ్యక్షుడు చొప్పరపు నాగ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండలంలోని యాకమూరులో రోటరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం శనివారం జరిగింది. ఈ శిబిరంలో డాక్టర్ అనిత, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ జగన్నాథరాజు 150 మందికి కంటి, దంత, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా అందజేశారు. కేసీపీ జీఎం సీకే వసంతరావు, రోటరీ కార్యదర్శి అమీర్‌మీర్జా తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..



గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ సేవాభవన్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. గుడివాడ లయన్స్ కంటి ఆస్పత్రి వారు ఉచిత నేత్ర పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కళ్లజోళ్లకు సిఫార్సు చేశారు. కార్యక్రమంలో లయన్స్ చైర్మన్ నిమ్మగడ్డ శశికళ, మాజీ సర్పంచ్ బాలాజీ పాల్గొన్నారు.

ఆకాశవాణి అనౌన్సర్ ఆనంద్ మృతి విచారకరం

గుడివాడ టౌన్: విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో అనౌన్సర్‌గా విశిష్ట సేవలందించిన ఏబీ ఆనంద్ మృతి విచారకరమని గుడివాడ పట్టణ సాహితీ స్రవంతి నిర్వాహకుడు వసుధ భసవేశ్వరరావు శనివారం పేర్కొన్నారు. ఆరుమళ్ల బ్రహ్మానందరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామని తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



పమిడిముక్కల: మంటాడలో ఆధునీకీకరించిన గీతామందిరంలో శనివారం శ్రీ విఘ్నేశ్వర, ఆంజనేయ, సాయిబాబా, నాగదేవత విగ్రహ ప్రతిష్టా మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ–రుక్మిణి కల్యాణం జరిపారు. పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కల్యాణం తిలకించారు. కెనరా బ్యాంక్ విశ్రాంత జనరల్ మేనేజర్, గీతా మందిర నిర్మాణ కమిటీ కార్యదర్శి పులి సాయిబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బెల్టు దుకాణాలు నిర్వహించేవారిపై చర్యలు

కైకలూరు: మద్యం బెల్టు దుకాణాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కైకలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సీఐ ఎస్‌కే రమేష్ హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా నుంచి ప్రత్యేకంగా వచ్చిన ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్సు మెంటు అధికారులు దాడులు నిర్వహించగా కైకలూరు మండలం శృంగవరప్పాడుకి చెందిన బలే వెంకటేష్, మండవల్లి మండలం అయ్యవారిరుద్రవరం గ్రామానికి చెందిన సయ్యద్ బాజీ నుంచి 15 మద్యం సీసాలు, ప్రొహిబిషన్ అధికారులు దాడి చేసి కైకలూరులో వేగిరెడ్డి మంగరాజు నుంచి ఆరు మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామని తెలిపారు.

విగ్రహ ప్రతిష్ట పూజలు



మండవల్లి: స్థానికంగా నిర్మించిన శ్రీ షిర్డి సాయి సంకీర్తనా మందిరంలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వాహకులు గుడిపాటి శ్రీరామ ఫణికుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్షీరాభిషేకం, తోరణ బంధన, గణపతి పూజ, హోమం నిర్వహించారు.

గుర్రపు డెక్క, తూటికాడను తొలగించరా?

- నాగులేరు కాలువ నుంచి వృథాగా పోతున్న నీరు
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు



నాగులేరు కాలువ నుంచి పామర్రు చానల్లోకి వృథాగా పోతున్న నీరు



పామర్రు డ్రెయిన్‌లో పేరుకుపోయిన గుర్రపు డెక్క

పామర్రు: పామర్రు డ్రెయిన్‌లో గుర్రపు డెక్క, తూటికాడ పేరుకుపోయి ఏళ్లు గడుస్తున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. పామర్రులోని చల్లపల్లి రోడ్డులోని డ్రెయిన్, కోటిరెడ్డిపేటలో మురుగు, వీరాంజనేయ పురంకాలనీలోని మురుగు అంతా దీనిలో కలిసి అది చివరకు వేల్పూరు మురుగు డ్రెయిన్‌లో కలుస్తుంది. ఈ చానల్ అంతా గుర్రపు డెక్క, తూడు కాడ నాచు తదితరాలు పేరుకుపోయింది. దీంతో మురుగు దిగువ ప్రాంతాలకు ప్రవహించడం లేదు. ఎక్కడి మురుగు అక్కడే అన్న చందాన ఉంటోంది. ఇరిగేషన్ అధికారులు డ్రెయిన్‌లో తూడుని తొలగించడం కాని, డ్రెయిన్‌లో పూడికతీత పనులు చేపట్టలేదు. దీంతో ఈ పరిస్థితి దాపురించిందని స్థానిక రైతులు వాపోతున్నారు.

పట్టించుకునే నాథుడే లేరు

పామర్రు డ్రెయిన్‌కు పక్కనే ఉన్న నాగులేరు కాలువ నుంచి ఓ తూము ద్వారా ఎప్పుడు కావాల్సి వస్తే అప్పుడు నీటిని తీసుకునే విధంగా తూము ఏర్పాటు చేశారు. ఈ తూముకు అడ్డంగా తలుపు లేక పోవడంతో కాలువ లోని నీరు నిరంతరంగా చానల్ లోకి చేరుతూ నీరు వృథా అవుతున్నాయి. ఈ విషయాన్ని స్థానిక రైతులు పలుమార్లు అధికారులకు వివరించినా పట్టించుకునే నాథుడే లేరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పామర్రు డ్రెయిన్‌లోని గుర్రపు డెక్క, తూటికాడను తొలగించడంతోపాటు పూడిక తీత పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా వృథాగా పోతున్న నీటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

గుర్రపుడెక్కను తొలగించాలి



పామర్రు డ్రెయిన్‌లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూటికాడతో మురుగు దిగువకు ప్రవహించక ఇబ్బందులు పడుతున్నాం. అదేవిధంగా చానల్లో పూడు పేరుకుపోవడంతో నీటి ప్రవాహం తగ్గి పోయింది. అధికారులు స్పందించి మురుగు డ్రెయిన్‌లోని గుర్రపు డెక్క, తూటికాడలను వెంటనే తొలగించాలి.

– మర్రెడ్డి అంజిరెడ్డి, రైతు, పామర్రు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

పామర్రు డ్రెయిన్‌లో గుర్రపు డెక్క తూటి కాడ పేరుకుపోయిన విషయం వాస్తవం. వీటిని తొలగించాలని, పూడిక తీత పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఈ పనులు పూర్తి చేస్తాం. నాగులేరు కాలువ నుంచి నీరు వృథాగా పోతున్న చోట ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి నీటిని వృథా కాకుండా చూస్తాం.

– భగవతి, డ్రెయినేజీ ఏఈ

స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కావాలి

తోట్లవల్లూరు: స్వచ్ఛ ఆంధ్రలో ప్రజలు భాగస్వాములు కావాలని ఉయ్యూరు డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి ఎస్.రాజేష్ పేర్కొన్నారు. మండలంలోని రొయ్యూరులో శనివారం ఆయన పర్యటించారు. చెత్త సేకరణ, తడి, పొడి చెత్త వేరు చేయటంపై రాజేష్ గ్రీన్ అంబాసిడర్లకు, ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్త సేకరణలో ప్రజలు గ్రీన్ అంబాసిడర్లకు సహకరించాలన్నారు. అనంతరం స్థానిక ఎంపీయూపీ పాఠశాల్లో విద్యార్థులతో రాజేష్ ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీఓ కేవీఎస్ రవికాంత్, ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్ పాల్గొన్నారు.



గుడివాడలో శుభ్రం చేస్తున్న ఆస్పత్రి సిబ్బంది

ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో..

గుడివాడ టౌన్: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వైద్యులు, వైద్య ఉద్యోగులు, సిబ్బంది స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి పరిసర ప్రాంతాలను శుభ్రపర్చే కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. ఇందిరాదేవి, అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో..

గుడివాడ టౌన్: ప్రభుత్వం ఇచ్చిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ పిలుపునకు కట్టుబడి పనిచేస్తామని షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ అన్నారు. శనివారం గ్రంథాలయంలో ప్రభుత్వ ఆదేశాలకు కట్టుబడి ఉంటామని గ్రంథాలయ ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు.

రామనపూడిలో..

గుడివాడరూరల్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషనల్ అధికారి, మండల ప్రత్యేకాధికారి సాల్మన్‌రాజు పేర్కొన్నారు. మండలంలోని రామనపూడిలో ప్రతి మూడో శనివారం ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ విష్ణుప్రసాద్, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్ : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, స్థానిక స్వామ్ ఐటీఐ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర ఆవశ్యకతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి ప్రతిజ్ఞ చేయించారు. ఐటీఐ కళాశాలలో ప్రిన్సిపాల్ కూనపురెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో అధ్యాపకులు మణి భీమరాజు, కృష్ణ మోహన్, విజయదుర్గ, జీఎస్‌వీ శివ, పలువురు విద్యార్థులు కళాశాల ఆవరణ, పరిశరాలను శుభ్రం చేశారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ దేవరపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. స్వచ్ఛత దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం కపిలేశ్వరపురంలో పర్యటించి తడి, పొడి చెత్త సేకరణను పరిశీలించారు. ఆరు బయట స్థలాల్లో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

రాపర్లలో..

రాపర్ల(పామర్రు): ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మదర్‌థెరిస్సా స్కూల్ ప్రిన్సిపాల్ ఎల్ పుష్ప పేర్కొన్నారు. మండలంలోని రాపర్ల గ్రామంలోని మదర్‌థెరిస్సా స్కూల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాపర్ల సచివాలయం వద్ద విద్యార్థులు తమ నృత్యంతో ఊరిని ఏ విధంగా శుభ్రం చేసుకోవాలో అవగాహన కల్పించారు.

మండవల్లిలో..

మండవల్లి: స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఏడీఏ జి వెంకటమణి, ఏఓ ఎస్‌కే జరీనా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

కైకలూరులో..

కైకలూరు: ప్రతిఒక్కరూ స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని ఎంపీడీఓ ఆర్.ఫణీంద్ర, తహసీల్దారు ఎండీ.ఇబ్రహీం పేర్కొన్నారు. శనివారం కైకలూరు పంచాయతీ ఈఓ ప్రత్తిపాటి ఆనంద భూషణం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కైకలూరు పెద్ద మసీదు సెంటర్‌లో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. వేమవరప్పాడులో సర్పంచ్ నున్న రాంబాబు, నాయకుడు రమేష్ ఆధ్వర్యంలో చెత్తను తొలగించారు. కైకలూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సూపరింటెండెంటు అల్లాడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డాక్టర్లు, సిబ్బంది తదితరులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.

ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

మొవ్వ: స్థానిక క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ సైన్సు గ్రూపు విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈనెల 18వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. తొలి రోజు 31 మంది బైపీసీ విద్యార్థులకు బోటనీ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుధాకర్ చీఫ్ సూపరింటెండెంట్‌గా వ్యవహరించారు.

18న వేలంపాట

గుడివాడరూరల్: మండలంలోని మోటూరు పెద మంచినీటి చెరువులోని చేపలను పట్టుకునేందుకు వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ సెక్రటరీ జనార్దనరావు శనివారం తెలిపారు. ఈనెల 18వ తేదీన ఉదయం 11గంటలకు పంచాయతీ కార్యాలయం వద్ద చెరువులో ఉన్న చేపలను పట్టుకునేందుకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వేలంలో పాల్గొనేవారు రూ.10వేలు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు.

ఆన్‌లైన్ కోర్సులతో మెరుగైన ఫలితాలు

కైకలూరు: విద్యార్థులు చదువుతో పాటు ఆన్‌లైన్ కోర్సులను పూర్తి చేస్తే ఉన్నత ఉద్యోగాలు సులభంగా సాధించవచ్చని వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ వై.శ్రీలత పేర్కొన్నారు. నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్‌హెన్స్‌డ్ లెర్నింగ్ (ఎన్‌పీటీఈఎల్) స్వయం ద్వారా అడ్వాన్స్‌డ్ కోర్సులపై ఆన్‌లైన్‌లో అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. మొత్తం 500 మంది విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. గౌహతి ఐఐటీ భౌతికశాస్త్ర ఆచార్యులు డాక్టర్ పాము, హైదరాబాదు మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ జి.ప్రసన్నకుమార్, విశాఖపట్నం గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ డొల్లా తరుణ్, అసిస్టెంటు ప్రొఫెసర్ జి.శ్రీనివాసరావు విద్యార్థులకు ఇంజినీరింగ్ సైన్స్ ఆవశ్యకతను వివరించారు. అధ్యాపకులు ఆర్.జాలాబాబు, ఉదయప్రకాశం, కె.రమేష్, నున్న శ్రీనివాసరావు, వి.సంధ్య, నల్లారి శ్రీనివాసరావు, బి.వేదాంతం, హరిప్రసాద్, ఇమ్మానియేల్, పాల్ దివాకర్ పాల్గొన్నారు.

- **బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి**



భాష్యం స్కూల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. స్థానిక భాష్యం పాఠశాల్లో శనివారం నిర్వహించిన వెస్ట్ జోన్ బాలికల జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో విజేతలకు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ బహుమతులు అందించారు. నల్లజర్ల టీం చాంపియన్‌షిప్ కైవసం చేసుకుంది. వెస్ట్ జోన్ జెడ్‌ఈఓ శ్రీమన్నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ బి.రామాంజనేయులు, భీమవరం, ఏలూరు, చింతలపూడి, పెనుగొండ, తణుకు, తాడేపల్లిగూడెం, నల్లజర్ల, కైకలూరు విద్యార్థులు పాల్గొన్నారు.

- **మృతుడి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ**

మండవల్లి: ఏలూరు వెళ్లే రహదారిలో శుక్రవారం రాత్రి పులపర్రుకు చెందిన ఘంటసాల శ్రీను ప్రమాదానికి గురై మృతి చెందిన విషయం విదితమే. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ శనివారం పరామర్శించారు. తొలుత కైకలూరులో ప్రభుత్వాస్పత్రికి వెళ్లి శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించాలని హాస్పిటల్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.

సంక్షిప్త వార్తలు

- **మృతుడి కుటుంబానికి సాయం అందజేత**

ముదినేపల్లి రూరల్: అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు ముదినేపల్లికి చెందిన వైద్యుడు అంబుల మనోజ్ శనివారం ఆర్థిక సాయం అందజేశారు. పేరూరుకు చెందిన వీర్ల వెంకటరత్నం రెండు కిడ్నీలు దెబ్బతిని అనారోగ్యం పాలై ఇటీవల మరణించాడు. సమాచారం తెలుసుకున్న వైద్యుడు మనోజ్ తన కుమార్తె, అమరావతి బ్రాండ్ అంబాసిడర్ వైష్ణవి తరఫున రూ.5వేలను వెంకటరత్నం కుటుంబ సభ్యులకు అందజేశారు.

- **మొక్కులు తీర్చుకున్న భక్తులు**

గుడ్లవల్లేరు: డోకిపర్రు భూ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి సన్నిధిలో భక్తుల తాకిడి అధికమైంది. భక్తులు తమ మొక్కులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెయిల్ ప్రతినిధి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు.

- **చికిత్స పొందుతూ మహిళ మృతి**

కురుమద్దాలి(పామర్రు): కురుమద్దాలి గ్రామానికి చెందిన మిన్నకూరి మేరీకుమారి (35) హైవే పనులకు వెళ్లిన నేపథ్యంలో ఆమె ఈనెల 6వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడింది. గుంటూరు జిల్లా ఏఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ నిర్వాహకులు ప్రత్తిపాడు వద్ద ఉన్న హైవే పనులను చేస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. గాయపడిన ఆమెను విజయవాడలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఆమె మృతి చెందింది. మేరీకుమారికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయమై గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.

- **విజేతలకు అభినందన**

నందివాడ: గ్రిగ్ మెమోరియల్ సెంట్రల్ జోన్ ఆటల పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తమిరిశ విద్యార్థులు జూనియర్ త్రో బాల్ నందు జిల్లా స్థాయిలో రన్నర్స్‌గా నిలిచారు. జూనియర్ బాలికలు షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లా స్థాయిలో రన్నర్స్‌గా నిలిచారు. వీరిని ఎస్ఎంసీ చైర్మన్ టి నాగరాజు, పాఠశాల హెచ్ఎం ప్రసాదరావు శనివారం అభినందించారు.

- **కుంభమేళాకు ఆర్టీసీ బస్సు**

గుడివాడ టౌన్: కుంభమేళా భక్తుల సౌకర్యం దృష్టిలో పెట్టుకుని ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ డి. రాజేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీన గుడివాడ డిపో నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు నాన్ ఏసీ స్లీపర్ బస్ బయలు దేరుతుందని పేర్కొన్నారు. ఈ యాత్ర ఏడు రోజులు ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు 73829 03299ను సంప్రదించాలని కోరారు.

- **ఓటు వినియోగంపై అవగాహన**

మొవ్వ: ఈ నెల 27న జరగనున్న కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటు వేసే విధానంపై శనివారం మొవ్వలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ మస్తాన్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్వచ్ఛ ఆంధ్ర సందర్భంగా కార్యాలయం ప్రాంగణాన్ని శుభ్రం చేశారు.

- **దరఖాస్తు చేసుకోండి**

నందివాడ: అసంఘటిత రంగ కార్మికుల కోసం ఈ–శ్రమ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్లు జనార్దనపురం సెంటర్లో శనివారం నిర్వహించారు.ఈ–శ్రమ్ పోర్టల్లో నమోదు కోసం అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవాలని గుడివాడ లేబర్ ఆఫీసర్ వి.ఎస్ బిందు సూచించారు. ఈ పథకంతో ప్రయోజనాలపై కార్మికులకు అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. ఎంపీడీఓ మల్లీశ్వరి, నీలం మురళీకృష్ణరెడ్డి, సతీష్, భాను, నారాయణ పాల్గొన్నారు.

ప్రజలతో స్నేహభావంతో మెలగండి

డీఎస్పీ ధీరజ్ వినీల్



ట్రాఫిక్ ఎస్ఐ, సిబ్బందితో మాట్లాడుతున్న డీఎస్పీ

గుడివాడరూరల్: ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది జవాబుదారీ తనంగా ఉంటూ ప్రజలతో స్నేహభావంతో మెలగాలని డీఎస్పీ వి.ధీరజ్ వినీల్ అన్నారు. స్థానిక ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను డీఎస్పీ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాదరావు, సిబ్బందికి ట్రాఫిక్‌పై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచలను డీఎస్పీ చేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. లారీలు రోడ్డుపై నిలపకుండా, ప్రత్యేకంగా లారీలు పట్టణంలో ఇష్టానుసారంగా రాకుండా ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లారీలకు కేటాయించిన సమయంలోనే లోడింగ్, అన్ లోడింగ్ చేయాలన్నారు. లారీలు వారికి కేటాయించిన స్టాండులోనే లారీలు నిలుపుదల చేయాలన్నారు.

‘జంపన’కు డీఎన్నార్ పరామర్శ



సుబ్బమ్మ మృతదేహానికి పూలమాల వేస్తున్న డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: ముదినేపల్లి–1 ఎంపీటీసీ సభ్యుడు జంపన కోటయ్యను మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ శనివారం పరామర్శించారు. కోటయ్య తల్లి సుబ్బమ్మ శనివారం మరణించారు. సమాచారం తెలుసుకున్న డీఎన్నార్, ఎంపీపీతో పాటు పలువురు నాయకులు వెళ్లి సుబ్బమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ ముదిరాజ్ విభాగం అధ్యక్షుడు కోమటి విష్ణువర్ధన్, మండల శాఖ అధ్యక్షుడు బోయిన రామరాజు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు సాక్షి సాయిబాబు, నాయకులు గంటా కోటేశ్వరరావు, కిషోర్, మర్రివాడ సుధాకరరెడ్డి, అల్లాభక్షు, దివి సతీష్, కొల్లి నాని, రామన నాగరాజు, జి చిన్ని పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సాక్షి కృషి అభినందనీయం



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు

గుడివాడ టౌన్: పేదల అభ్యున్నతికి విద్య ఎంతో అవసరమని భావించిన జగతీ పబ్లికేషన్స్ యాజమాన్యం (సాక్షి) చూపుతున్న శ్రద్ధ అభినందనీయం అని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్నారు. సాక్షి దినపత్రిక యాజమాన్యం పట్టణంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. గత రెండు రోజులుగా పట్టణంలోని అన్ని పురపాలక సంఘ పాఠశాలలు, ఫాదర్ బియాంకి, మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. పట్టణంలోని ఆరు మున్సిపల్, మూడు ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన 759 మంది విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేసినట్లు సాక్షి ప్రతినిధులు తెలిపారు. సాక్షి దినపత్రిక తీసుకున్న ఈ నిర్ణయంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

కుంగిన రహదారిలో వాహనచోదకుల అవస్థ

ముదినేపల్లి రూరల్ : ముదినేపల్లి నుంచి బంటుమిల్లి వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి పలు ప్రాంతాల్లో కుంగిపోవడంతో వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. ఈ రహదారిలో కోమర్రు అడ్డరోడ్డు వద్ద పూర్తిగా కుంగిపోవడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వీధిలైట్లు లేకపోవడం, ఎదురుగా వచ్చే భారీ వాహనాల లైట్ల వెలుతురు ద్విచక్ర వాహనదారుల కళ్లల్లో పడుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి



తోట్లవల్లూరులో ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు



పామర్రులో మాట్లాడుతున్న స్పెషల్ ఎడ్యుకేషన్ మాస్టర్ బాలాజీ

తోట్లవల్లూరు: చిన్నారులకు పౌష్టికాహారం అందించటం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటవుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరి అన్నారు. స్థానిక జెడ్పీ పాఠశాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు రోజులుగా జరుగుతున్న పోషణ్ భీ–పఢాయి భీ శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. సూపర్‌వైజర్ సుజాత, కార్యకర్తలు కోకిలారాణి, మల్లీశ్వరి, విజయ పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: దివ్యాంగ పిల్లల పోషణపై దృష్టి సారించాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఎ.విజయఫ్లారెన్స్ అన్నారు. శనివారం గుడ్లవల్లేరులో పోషణ్ భీ–పఢాయి భీ పథకంపై శిక్షణలో ఆమె మాట్లాడారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: స్థానిక కంచర్ల రామారావు జెడ్పీ హైస్కూల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న పోషణ్ భీ–పఢాయి భీ శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. చివరి రోజున దివ్యాంగ పిల్లలను ప్రాథమికంగా గుర్తించి, వారి అభివృద్ధికి వ్యూహాత్మక చర్యలపై స్పెషల్ ఎడ్యుకేషన్ మాస్టారు బాలాజీ వివరించారు.ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయకుమారి, సత్యశ్రీ పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: కానుకొల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల్లో పోషణ భీ–పఢాయి భీ మూడో రోజు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీప్రసన్న, పాఠశాల హెచ్ఎం ఎస్‌వై మాధవకుమార్ పాల్గొని కార్యకర్తలకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.

ఏఎన్ఎం హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి

పామర్రు: ఇంజినీర్స్ సిండికేట్ ఏలూరు, నోబుల్ మైండ్స్ సంస్థ ఆధ్వర్యంలో గత ఏడాది డిసెంబర్‌లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన జనరల్ నాలెడ్జి(జీకే), సైన్స్ టాలెంట్ టెస్టులో పామర్రు ఏఎన్ఎం హైస్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారని ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. ఫలితాలు శనివారం రావడంతో విజేతలను స్థానిక యలమర్రు రోడ్డులోని ఏఎన్ఎం హైస్కూల్లో అభినందించారు. ఈ పోటీల్లో వై జితేంద్ర, డి లావిన్ కార్తీకలు తృతీయస్థానం సాధించారు. డి ప్రణయ్, ఎన్‌హర్ష, జీ సన్నిధి 4వ స్థానం, వినీల, ప్రణతి 5వ స్థానం, ఎండీ గౌసియా, కె వర్షిణీ 6వ స్థానం, ఎండీ షల్మాసుల్తానా, టీ హర్షిత, హంగేలా, దివ్య 7వ స్థానం, పీ నాగ వైష్ణవి, సీహెచ్ ధాత్రి శరణ్య 8వ స్థానం, జ్ఞానేశ్వర్, ముషరఫ్ అలీఖాన్, వీ జ్యోతిరాదిత్యలు 9వ స్థానం సాధించారని పేర్కొన్నారు.